కేటీఆర్‌ను విమర్శించే స్థాయి మైనంపల్లికి లేదు



కేటీఆర్ కాళ్లు మొక్కుతున్న ఫొటో ప్రదర్శిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, నందికంటి శ్రీధర్



మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



ప్రచారంలో మర్రి మమతరెడ్డి

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/మల్కాజిగిరి: పదవుల కోసం కాళ్లు పట్టుకున్న మైనంపల్లి హన్మంతరావుకు కేటీఆర్‌ను విమర్శించే స్థాయి లేదని బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. నేరెడ్‌మెట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోవాలే కానీ వ్యక్తిగత దూషణలు చేయవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందన్న నైరాశ్యంతో, గుండాగిరి ప్రదర్శించాలని అత్యుత్సాహంతో మాట్లాడుతున్నారన్నారు. మహిళతో సమావేశంలో పాల్గొన్న మైనంపల్లి హన్మంతరావు దిగజారి మాట్లాడటం ఆయన సంస్కారాన్ని తెలియజేస్తుందన్నారు. మైనంపల్లి మా పార్టీకి స్టార్ క్యాంపెయినర్‌గా మారాడన్నారు. ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన కేటీఆర్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. పదవి కోసం కాళ్లు పట్టుకోవడం, టికెట్టు ఇవ్వకపోతే బయటకు వెళ్లిపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏమి చేశారని టికెట్టు ఇచ్చారని, కేవలం సూట్‌కేసులు మోస్తే టికెట్టు ఇచ్చారన్నారు. మల్కాజిగిరిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఎక్కడైనా చర్చకు సిద్ధమేనా అని ఆయన ప్రశ్నించారు.



మాజీ కార్పొరేటర్లతో కలిసి ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి



ప్రచారంలో చాయ్ తాగుతూ సేద తీరుతున్న మర్రి

ప్రచారంలో దూకుడు పెంచిన బీజేపీ



రాంచందర్‌రావుకు మద్దతుగా మాట్లాడుతున్న కేంద్ర మంత్రి అశ్వినికుమార్



బ్రాహ్మణ సంఘం నాయకులతో..

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావు ప్రచారంలో దూకుడు పెంచారు. నియోజకవర్గం పరిధిలోని 9 డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక వైపు అధిష్ఠానం రాంచందర్‌రావుకు మద్దతుగా పార్టీ ప్రముఖులు, సినీతారలతో ప్రచారం ఉండేలా చూస్తున్నారు. పార్టీ అనుబంధంగా ఉన్న బీజేవైఎం, మహిళా మోర్చా, ఎస్సీ మోర్చా, ఓబీసీ మోర్చా నాయకులు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు రాంచందర్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంఘం నాయకులు జగన్‌మోహన్‌శర్మ, భాస్కరమూర్తి, చంద్రమౌళి, వాణిశ్రీ తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

తెలంగాణలో బీజేపీ రావాలి

రాంచందర్‌రావుకు మద్దతుగా కేంద్ర మంత్రి అశ్వినికుమార్ హాజరై మాట్లాడుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను నమ్మవద్దన్నారు. రాంచంద్రరావును గెలిపించాలన్నారు. మురళీధర్‌రావు, టీంసాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ దంపతులు



బోడుప్పల్: బీఆర్‌ఎస్‌కు చెందిన బోడుప్పల్ 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతారెడ్డి దంపతులు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో హేమలతారెడ్డి భర్త పులకండ్ల జంగారెడ్డికి 16వ డివిజన్‌కి బీఫామ్ ఇచ్చిన తర్వాత క్యాన్సిల్ చేశారు. దీంతో జంగారెడ్డి సతీమణి హేమలతారెడ్డి 18వ డివిజన్‌లో ఇండిపెండెంట్‌గా భారీ మెజార్టీతో గెలుపొందారు. మంత్రి మల్లారెడ్డి పిలుపు మేరకు బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రస్తుతం తమకు బీఆర్‌ఎస్‌లో సరైన గౌరవ దక్కడం లేదని, కాంగ్రెస్‌లో చేరినట్లు వెల్లడించారు. అలాగే 11వ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు పార్టీలో చేరారు.

ఎక్కడికి వెళ్లినా సంపూర్ణ మద్దతు

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్‌లో తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఉప్పల్: రామంతాపూర్ పూనం భవన్‌లో మహిళా శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలకు బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో బీఆర్‌ఎస్ ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రతి మహిళా సోదరి తనకు ఎంతో ఆప్యాయంగా మద్దతు తెలుపుతున్నారని, మహిళల సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్‌కు ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, మహిళా శక్తి ఫౌండేషన్ అధ్యక్షురాలు దినేపల్లి స్వరూపరాణి, సంధ్యా, మంజుల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మద్దతు

ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉప్పల్‌లో శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి లారీ ఓనర్స్‌ను మద్దతు కోరారు. వారు మద్దతు ప్రకటిస్తూ శాలువాతో సత్కరించారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రైవేటు టీచర్లతో బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో శనివారం ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్‌తో బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం అయ్యారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో కేసీఆర్‌కు హ్యాట్రిక్ ఇచ్చి ఉప్పల్‌లో కూడా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ప్రైవేటు టీచర్లు సత్తిరెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సమస్యలను పరిష్కరిస్తాం

కుషాయిగూడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వ నేతృత్వంలో అన్ని మతాల పండగలకు సమాన గౌరవం కల్పిస్తూ పెద్దఎత్తున అధికారికంగా నిర్వహించడం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని క్రైస్ట్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన క్రిస్టియన్ల సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల స్థలంలో రూ.10 కోట్లతో క్రిస్టియన్ భవనాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు చర్చిల నిర్మాణానికి ఎన్నో కఠిన నిబంధనలు ఉండేవని పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఉప్పల్‌లో ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తానని, తనకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు.



ప్రైవేటు టీచర్లతో బండారి లక్ష్మారెడ్డి



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో క్రిస్టియన్ల సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం

ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి



సూర్యనగర్‌లో అయ్యప్ప స్వాములకు ప్రసాదం వడ్డిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి



ఆర్టీసీ కార్మికులతో మందముల పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల రజితారెడ్డి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్, సీపీఐ నేత సత్యప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వామని తెలిపారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్‌తోనే ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను, కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు పీజీ సుదర్శన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్, ధర్మేంద్ర, నుస్రత్ ఖాన్, రాజేష్, మధుసూదన్‌రెడ్డి, బెల్లం శ్రీనివాస్, కంది మహేష్, సురేష్, శ్రీవాస్, విజయ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తాం

కాప్రా: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కుషాయిగూడ ఆర్టీసీ డిపో వద్ద కార్మికులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మీ అందరికీ అండగా ఉండే కాంగ్రెస్ గుర్తును గుర్తుంచుకోవాలని, మీతో పాటు మీ తోటివారికి కూడా తెలియజేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

కాప్రాలో ఇంటింటి ప్రచారం

కాప్రా: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం కాప్రా డివిజన్ భాస్కర్‌రావునగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీలను వివరించారు. ఉప్పల్‌లో ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని ఓటర్లను అభ్యర్థించారు.



కాప్రా భాస్కర్‌రావునగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ డివిజన్ సరస్వతి కాలనీలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

బీజేపీకి పట్టం కట్టేందుకు ఉప్పల్ ప్రజలు సిద్ధం

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్



ఉప్పల్‌లో పాదయాత్ర చేస్తున్న బీజేపీ అభ్యర్థి ప్రభాకర్ తదితరులు

ఉప్పల్: ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ శనివారం ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలో కార్యకర్తలు, నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలో ప్రజల నుంచి దోచుకుని దాచుకునే నైజం కలిగిన పార్టీలని, వాటికి ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. నిత్య ప్రజల్లో ఉండి వారి బాధలు తెలిసిన తనకు గతంలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆశలను అడియాసలు చేయకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయించానన్నారు. ఉప్పల్‌లో తైబజారు రద్దు చేయించి పేదలకు అండగా నిలిచానని, గెలిపిస్తే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. కార్మికులకు అండగా ఉంటానని, కనీస వేతనాలకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఆగిపోయిన అభివృద్ధిని మళ్లీ చిగురింపజేస్తానని తెలిపారు. ఈసారి కూడా తనకు మరో అవకాశం కల్పించాలని, ప్రజలు తిరిగి బీజేపీకే పట్టం కడతారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో రానున్నది బీజేపీ సర్కార్

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్, న్యూరాఘవేంద్రనగర్, అన్నపూర్ణ కాలనీ, శ్రీసాయినగర్, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్, వీర సావర్కర్‌నగర్, బాబానగర్‌లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలు అధికార పార్టీపై వ్యతిరేకతతో ఉన్నారని, అవినీతి లేని ప్రభుత్వం రావాలని ప్రజలు మార్పు కోరుతున్నట్లు కనిపిస్తుందన్నారు. బీజేపీపై ఉప్పల్ ప్రజలు అభిమానం చూపిస్తున్నారన్నారు. జిల్లా అధికార ప్రతినిధి పాతగాని గోపాల్‌గౌడ్, అంపాల పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు, రవినాయక్, హన్మంత్, మల్కా ప్రకాష్, నవీన్, అన్వర్, శ్రీధర్‌రెడ్డి, చంద్రమౌళి, రాజిరెడ్డి, అభిషేక్ గౌడ్, నవీన్ గౌడ్, నర్సింహారెడ్డి, యేగేశ్వర్‌రెడ్డి, గోపి, అనితారెడ్డి, మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



14వ డివిజన్‌లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం 14వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వెంకట్‌రెడ్డినగర్, పద్మావతి కాలనీ ఫేస్‌–2 కాలనీల్లో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, 15వ డివిజన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, కాంగ్రెస్ నాయకులు లోకేష్, రాఘవ, దేవేందర్, ఎల్లయ్య, రాంచందర్, సత్యనారాయణ, సందీప్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మేడిపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు. పీర్జాదిగూడ, మేడిపల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం పలు డివిజన్లలో అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విజయం కోసం గడపగడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.